17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 16 జులై 2024 | పేజీలు 9

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలోని అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని నూతన భవనం నందు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్, పి.శ్రీనివాసులు, డిఆర్‌ఓ బి.పుల్లయ్య, డ్వామా పీడీ రాజశేఖర్‌లతో జిల్లాలోని నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని అర్జీదారుల సమస్య గురించి క్షుణ్ణంగా తెలుసుకొనుటకు సంబంధిత అధికారులతో స్వయంగా తానే ఫోన్‌లో మాట్లాడడంతో పాటు అర్జీదారుని ద్వారా మాట్లాడించి పరిష్కారానికి చర్యలు తీసుకొనేలా చర్యలు చేపడుతున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంకు జిల్లాస్థాయిలో, నియోజకవర్గ, మండలస్థాయిలో నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదికలో విధిగా నియోజకవర్గ, మండలస్థాయి అధికారులు హాజరవ్వాలని, వారి శాఖలపరిధిలో వారి కిందిస్థాయి అధికారులు కార్యక్రమంలో పాల్గొంటున్నది లేనిది జిల్లా అధికారులు పరిశీలించాలన్నారు. ఈకార్యక్రమంలో అందిన అర్జీల పరిష్కారంకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై ప్రతివారం సమీక్ష నిర్వహిస్తామన్నారు. అర్జీలపరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి పరిష్కారమే ప్రధానంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### మామిడితోట కంచెకు విద్యుత్ సరఫరా

# మహిళ, కోతి, శునకాలు మృతి

**మాజీ సింగల్ విండో అధ్యక్షుడు చక్రపాణి నాయుడు మామిడి తోపు గ్రామానికి ఆనుకొని ఉండడంతో ఈ ఘటన**

**మృతురాలికి ఇద్దరూ ఆడబిడ్డలు**



**వి.కోట, మేజర్‌న్యూస్:**

వి.కోట మండలం యాలకల్లు పంచాయతీ కేపీ.బండ (కపట్లబండ) సమీపంలో మామిడి తోటకు ఉన్న కంచెకు విద్యుత్ సరఫరా కావడంతో అహ్మద్ జాన్ భార్య అసిఫా(35) మృతి చెందింది. సోమవారం ఉదయం11.30 గంటలకు విద్యుత్ కంచెను ఆనుకునే ఉన్న మహిళ ఇంటి వెనక స్నానాల గదికి వెళ్లి వస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై మహిళమృతి చెందింది. అక్కడికి సమీపంలోనే అదే కంచెకు తగిలి రెండు శునకాలు, ఓ కోతి సైతం మృత్యువాత పడ్డాయి. చక్రపాణినాయుడు మామిడి తోటలోకి ఎవరు ప్రవేశించకుండా మామిడి తోపు కంచెకు విద్యుత్ అమర్చినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇంకొంతమంది తోటకు చెందిన మోటారుకు సంబంధించిన స్టార్టర్ కంచెకు అమర్చి ఉండటంతో మిగిలిన వైర్లు అక్కడ స్తంభానికి చుట్టి ఉన్నారు. ఆ వైరు తెగిపోయి కంచెకు విద్యుత్ సరఫరా వెళ్ళి విద్యుత్

మిగతా 2లో

### పాపం విద్యార్థులు



# గాలిలో ప్రాణాలు

**నాయుడుపేట అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్**

**100 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థత**

**జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల పరామర్శ**

నాయుడుపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో ఆదివారం ఫుడ్ పాయిజన్ కావడంతో సుమారు 100 మందికి పైగా విద్యార్థులు వాంతులు విరోచనాలతో అస్వస్థత గురయ్యారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శనివారం రాత్రి చేసిన పూరీలను ఆదివారం ఉదయం విద్యార్థులకు పెట్టారు. దీంతో పాటు మధ్యాహ్నం చికెన్ పెట్టడంతో ఫుడ్ పాయిజన్ అయినట్లు తెలిసింది.

2లో



## గురుకుల విద్యార్థులకు సర్వత్రా పరామర్శలు

**మెరుగైన వైద్యచికిత్సలు అందజేయండి సంక్షేమశాఖ మంత్రి**

**బాధ్యులపై చర్యలు... కలెక్టర్**



**గూడూరు / నాయుడుపేట, మేజర్‌న్యూస్:**

నాయుడుపేట గురుకుల పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి బాల వీరాంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి గురుకుల పాఠశాలలో ఆహారం కలుషితం కావడంతో 100 మంది విద్యార్థులు ఆసుపత్రిపాలు కావడం తెల్సిందే. విషయం తెల్సుకున్న మంత్రి సోమవారం ఉదయం గూడూరు ప్రాంతీయ వైద్యశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థులతో పాటు నాయుడుపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను స్థానిక గూడూరు, సూళ్లూరుపేట శాసనసభ్యులు పాశం సునీల్‌కుమార్, విజయశ్రీలతో కలసి విద్యార్థులను పరామర్శించారు. నాయుడుపేట అంబేద్కర్ గురుకుల పాఠశాలలో దాదాపు 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి విచారం వ్యక్తం చేశారు. ఆయన నాయుడుపేట గురుకుల పాఠశాలలో పరిస్థితులను అక్కడి సిబ్బందితోపాటు అధికారులను అడిగి తెల్సుకున్నారు. గురుకుల పాఠశాలల్లో వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నాయుడుపేట గురుకుల పాఠశాలలో అస్వస్థకు గురై గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి బాల వీరాంజనేయులు తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌లతో కలిసి విద్యార్థులను పరామర్శించారు. వైద్యాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల పరిస్థితిపై వివరాలు

మిగతా 2లో

## ప్రజా సేవకు ప్రతిరూపంగా నిలుస్తా

**ఎంపీ విధుల విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తా**

**నా చిత్తూరు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా**

**అభినందన సభలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావుని ఘనంగా సత్కరించిన ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ అధికారులు**

5లో



## ప్రజా పరిష్కార వేదికకు 131 అర్జీలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సకాలంలో అర్థవంతమైన పరిష్కారం చూపాలని, అలసత్వం సహించేదిలేదని జిల్లా జాయింట్ కలెక్టర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్, డిఆర్‌ఓ పెంచల్ కిషోర్, డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, కోదండరామిరెడ్డితో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసల్ సిస్టంలో భాగంగా కలెక్టరేట్లో ప్రజల నుంచి ఫిర్యాదులను పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.



**శాఖల వారీగా అర్జీల వివరాలు...**

రెవెన్యూ శాఖ-94, సర్వే, ల్యాండ్ రికార్డ్స్-5, పోలీస్ శాఖ-7, జిల్లా పౌర సరఫరాల శాఖ-1, సెర్ప్-2, పిడి డిఆర్‌డిఏ-4, మునిసిపాలిటీ-3, ఎస్.ఈ ఇరిగేషన్-2, రిజిస్ట్రేషన్అండ్ స్టాంప్స్-1, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ-2, ఎంపిడిఓ-5, తుడ వాటర్ ప్లాంట్-1, గురుకుల పాఠశాల-1, ఐ.సి.డి.ఎస్-2, డిపిఓ-1 వెరసి మొత్తం 131 అర్జీలు అందాయని, సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా నాణ్యతగా, అర్థవంతంగా పరిష్కరించాలని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

## సంస్కృతి వర్సిటీలో అవధాన ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, రిషి హుడ్ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడవ అవధాన సంగమ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెంగళూరులోని విద్యానికేతన్ సంస్థ డైరెక్టర్ విజయకృష్ణ రాజగోపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా, విశ్వవిద్యాలయం వైస్–చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్.కృష్ణమూర్తి మానవ విజ్ఞాన కేంద్రం రిషివుడ్ విశ్వవిద్యాలయం, మానవ విజ్ఞాన కేంద్రం డైరెక్టర్ ప్రొ. సంపదానంద మిశ్రతో కలిసి ప్రారంభించారు. రాజగోపాల్ మాట్లాడుతూ అవధాన ప్రక్రియపై సరైన అవగాహన కల్పించడం కోసం ఈ అవధాన సంగమ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. విద్యార్థులందరూ అవధాన ప్రక్రియ కౌశలాలను నేర్చుకోవాలని సూచించారు. అవధాన సంగమం ముఖ్య నిర్దేశకులు ప్రొ.సంపదానంద మిశ్ర మాట్లాడుతూ, అవధాన ప్రక్రియ ద్వారా విద్యార్థుల్లో నిగూఢంగా ఉన్న మేధో శక్తిని బయటకు తీయడం అని తెలియజేశారు. అవధానం ద్వారా జ్ఞాపకశక్తి, సృజనాత్మకత, సందర్భాన్ని అనుసరించి ఆలోచించడం మొదలైనటువంటి స్కిల్స్ డెవలప్ అవుతాయన్నారు. డా.ధూళిపాల మహదేవమణి మాట్లాడుతూ అవధాన ప్రక్రియ అనేటువంటిది అత్యంత క్లిష్టమైనది, ఆ ప్రక్రియకు సంబంధించిన మెలకువలను నేర్చుకున్నప్పుడు విద్యార్థులు చక్కగా వారి బుద్ధి వికసితమవుతుందని, తద్వారా వాళ్ళు సరళంగా సులభంగా అవధానం చేయగలరని వివరించారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ, అవధాన ప్రక్రియ అత్యంత ప్రాచీనమైనదని, మేధో సంపత్తిని వర్ధింపజేసే ప్రక్రియని, ఈ అవధాన ప్రక్రియపై ప్రత్యేకించి విద్యార్థులకు బోధించాలనే సత్సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని మూడవసారి రిసివుడ్ విశ్వవిద్యాలయం సహకారంతో నిర్వహించామని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న మేధోశక్తిని ఆలోచింపజేసే శక్తిని, భౌద్ధిక వికాసాన్ని సంపాదించడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్ల, ఇన్చార్జి రిజిస్టర్ ప్రొఫెసర్ ఆర్జే రమాశ్రీ, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సచ్చిదానందమూర్తి, డాక్టర్ నీలాబ్ శర్మ, అడిషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ వైష్ణవి విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజా పరిష్కార వేదికకు 70 ఫిర్యాదులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మీకోసం ప్రజాసమస్యల పరిష్కార వేదికకు జిల్లా నలుమూలల నుంచి 70 ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఎస్పీ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఎస్పీ నేరుగా ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేసి సకాలంలో పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు వారి పరిధిలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయచున్నారు. ఆ ఫిర్యాదులను మీకోసం – ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన వెంకట్రావు, అదనపు ఎస్పి శాంతి భద్రతలు కులశేఖర్, అదనపు ఎస్పీ క్రైమ్ బిహెచ్ విమల కుమారి, ఎస్బి డిఎస్పి వెంకటాద్రి పాల్గొన్నారు.



## అన్నే రామకృష్ణకు నివాళులు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయంలో ఓటర్ల జాబితా వెరిఫికేషన్ రాష్ట్ర ఇంచార్జి అన్నే రామకృష్ణ హఠాన్మరణానికి చింతిస్తూ గొల్లపూడిలోని వారి నివాసంలో మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో కలిసి తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు నాయుడుపేట స్వర్ణముఖి ఆయకట్టు మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు, సోంపల్లి హరినాయుడు అన్నే రామకృష్ణ పార్థివ దేహానికి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం సోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.



## పాపం విద్యార్థులు.. గాలిలో ప్రాణాలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో ఆదివారం ఫుడ్ పాయిజన్ కావడంతో సుమారు 100మందికి పైగా విద్యార్థులు వాంతులు విరోచనాలతో అస్వస్థత గురయ్యారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శనివారం రాత్రి చేసిన పూరీలను ఆదివారం ఉదయం విద్యార్థులకు పెట్టారు. దీనితో పాటు మధ్యాహ్నం చికెన్ పెట్టడంతో ఫుడ్ పాయిజన్ అయినట్లు తెలిసింది. ఆదివారం పెట్టిన చికెన్ ధర తక్కువగా ఉంటుందని రెండు రోజులు ముందే కొనుగోలు చేసి దాచి ఉంచిన చికెన్ అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నాసిరకం నూనెలను వాడుతున్నందు వల్ల తరచూ ఫుడ్‌పాయిజన్ అవుతున్నట్లు తెలిసింది. అస్వస్థతకు గురైన విద్యార్థులను నాయుడుపేట, గూడూరు ప్రభుత్వ వైద్య శాలలకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీహరి నాయుడు పేట పట్టణంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సంఘటనతో భీతిల్లిన కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఇళ్లకు తీసుకుని వెళుతున్నారు.



## మామిడి తోట కంచెకు విద్యుత్ సరఫరా మహిళ, కోతి, శునకాలు మృతి

(మొదటిపేజీ తరువాయి)

ఘాతానికి కారణమై ఉండొచ్చని కొందరు భావిస్తున్నారు. వి.కోటకు చెందిన మాజీ సింగల్ విండో అధ్యక్షు సి.చక్రపాణి నాయుడుకు చెందిన మామిడి తోట. ఆదివారం తోటలో మామిడికాయలు కోసేందుకు కూలీలు వచ్చి వెళ్లారని, ఈరోజు ఉదయం సైతం కాయలను టెంపోకు లోడ్ చేశారు. ఉదయం నుంచి వర్షం పడుతుండటంతో విద్యుత్ ఘాతం జరిగి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. మృతురాలి ఆసిఫా(35)కు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఈ సంఘటనకు కారుకులైన మామిడితోపు యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకొని మృతురాలి కుటుంబానికి తగున్యాయం చేకూర్చాలని మృతురాలు బంధువులు ఆరోపి స్తున్నారు. సమాచారం అందుకున్న వి.కోట పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన









వైనంపై ఆరా తీస్తున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న సీఐ లింగప్ప, ఎస్సై బాబులు ఘటన స్థలానికి చేరుకుని మృతురాలి కుటుంబ సభ్యులకు నచ్చి చెప్పి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి, వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గురుకుల విద్యార్థులకు సర్వత్రా పరామర్శలు

(మొదటిపేజీ తరువాయి)

తెలియచేయాలని ఆదేశాలు జారీ చేశారు. రెండు రోజుల కిందట వండిన ఆహార పదార్థాలను ఆదివారం మధ్యాహ్నం భోజనంలో వండించడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని తోటి విద్యార్థులు పేర్కొన్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థులను గురుకుల సిబ్బంది హుటాహుటిన నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి కలుషిత ఆహారం తినడం వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు వెల్లడించారు. ఇందులో 50 మంది పిల్లలు తీవ్ర, మిగిలిన విద్యార్థులు స్వల్ప అనారోగ్యం పాలయ్యారు. కొంత మంది విద్యార్థులను మెరుగైన చికిత్స నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ మున్సిపల్? కమిషనర్?, తహసీల్దార్, స్పందించారు.

**వైద్యారోగ్యశాఖ మంత్రి స్పందన...** గురుకుల విద్యార్థుల అస్వస్థతపై ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ స్పందించారు. అక్కడి వైద్య అధికారులతో మాట్లాడి వైద్యం అందుతున్న వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు వారికి అందుతున్న వైద్యసేవలు తెలియచేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. అనంతరం కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా వైద్యాధికారి శ్రీహరితో వివరాలు తెలుసుకుని ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్?కు వివరించారు.

**జేసీ ఆధ్వర్యంలో కమిటీ...** గూడూరు ప్రాంతీయ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న నాయుడుపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల బాలురను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి తిరుపతి జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్, జిల్లా స్థానిక ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీలతో కలిసి పరామర్శించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటుతో నిర్లక్ష్యం వహించిన వారిపై తదుపరి చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని శాంతిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, ఏక రూప దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ మంచి విద్యావంతులుగా ఎదగాలని తద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, మంచి మానవతా దృక్పథంతో ఉండాలని చేతనైనంత వరకు ఇతరులకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ నాయుడు, పివి.నాగరాజు, జనార్దన్ రెడ్డి, చంద్రశేఖర్, ఆర్ఎస్.మని, రమేష్, చలపతి, నాగరాజు, శ్యామలమ్మ, అనసూయ, సుగుణమ్మ, రూప, స్కూల్‌కమిటీ చైర్మన్ సరిత, ప్రధానోపాధ్యా యుడు నటరాజు, ఉపాధ్యాయ బృందం పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జాతీయ సంస్కృత వర్సిటీకి నాక్ ఏ ప్లస్ గ్రేడ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంకు న్యాక్ కమిటీ చే ఏ ప్లస్ గ్రేడ్ సాధించినట్లు వర్సిటీ ఉప కులపతి ఆచార్య జి.యన్.ఆర్.కృష్ణమూర్తి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె. రమాశ్రీ తెలిపారు. సోమవారం వర్సిటీలోని ఉప కులపతి చాంబర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. 2020 సంవత్సరంలో రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠంగా ఉన్న ఈ విద్యాపీఠం నేషనల్ సంస్కృతి యూనివర్సిటీ హోదా వచ్చిన తర్వాత న్యాక్ కమిటీ మూడవ సైకిల్లో ఏ ప్లస్ గ్రేడ్ ను సాధించిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా విశ్వవిద్యాలయంలో బోధన, బోధనేతర సిబ్బంది పరిశోధకులు విద్యార్థుల సహకారంతో బోధనా రంగంలోనూ, ఇటు పరిశోధన రంగంలోనూ విశేషమైన కృషిని అభివృద్ధిని సాధించారని కొనియాడారు. విశ్వవిద్యాలయంలో నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం ఎన్నో నూతన, సరికొత్త కోర్సులను, వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పరిశోధకులు, ఆచార్యులు సహకారంతో ఎన్నో జాతీయ స్థాయి ప్రాజెక్టులను సమర్ధవంతంగా పూర్తి చేయడం జరిగింద న్నారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేకమైన రెండు జర్నల్స్ లను ప్రచురించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య రజినీకాంత్ శుక్ల, ఐక్యూఏసీ డైరెక్టర్ ఆచార్య సతీష్, పిఆర్ ఆచార్య వి.రమేష్ బాబు, ప్రొ.కె.కాదాంబిని, ప్రొ. ఆర్. దీప్త, ఎపి.ఆర్.ఓ డా.కనపాల కుమార్, డా.బుల్టీదాస్, న్యాక్ ఎస్.ఎస్.ఆర్ కమిటీ సభ్యులు, డి.వి.వి కమిటీ సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## డయేరియపై అవగాహన

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్య పాళెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు. తల్లి దండ్రులకు అతిసారం, చేతి శుభ్రతపై అవగాహన కార్యక్రమం జరిగింది. హెల్త్ సూపర్ వైజర్ నాగేంద్ర మాట్లాడుతూ విద్యార్థులు, గ్రామస్తులు చేతి వేళ్ళను పరి శుభ్రంగా ఉంచుకోవాలని, మలవిసర్జనకు బహిర్భూమికి వెళ్లరాదని, కలుషితమయిన ఆహార పదార్థాలు, తాగునీరు వాడరాదని అతిసార వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం, ఎ.ఎన్.ఎమ్. ఇందిరమ్మ, ఆశావర్కర్ దుర్గ, అంగన్వాడీ కార్యకర్త మోహన రాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## జీడి నెల్లూరుకు పరిశ్రమలు తీసుకొస్తా : ఎమ్మెల్యే

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో కార్ల విడిభాగాల తయారీ కోసం కొరియా దేశానికి చెందిన కే ఏవి గ్లోబల్ వెంచర్ సంస్థ సీఈవో యంగ్ దే నౌన్ విడిభాగాల తయారీ పరిశ్రమ నెలకొల్పడానికి వారు ఆసక్తి చూపుతు న్నట్లు గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు. త్వరలో రానున్న రోజుల్లో మరింత పారిశ్రామిక వేత్తలతో పరిశ్రమలు తీసుకోరావడా నికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడమే నా ధ్యేయం అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు. గంగాధర నెల్లూరును మరో శ్రీ సిటీ చేయడమే తన లక్ష్యమన్నారు.



## విద్యార్థులకు ఎంపీ పరామర్శ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేటలోని బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను పరిశీలిం చిన తిరుపతి పార్లమెంట్ ఎంపీ మద్దెల గురుమూర్తి ఆదివారం అర్ధరాత్రి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు భోజనం వికటిం చడంతో 110 మంది విద్యార్థులను నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. ఈ విషయం తెలుసు కున్న ఎంపీ గురుమూర్తి హుటాహుటిన నాయుడుపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులను పలకరించి వైద్యులతో వారి ఆరోగ్య విషయాలను ఆరా తీసి అనంతరం నాయుడుపేటలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను పరిశీలించడమే కాకుండా ఎంపీ నిధుల నుండి మినరల్ వాటర్ ప్లాంట్‌ను శాంక్షన్ చేయడం జరిగింది. అంతేకాకుండా ఆ గురుకుల పాఠశాలకు ఎటువంటి అవసరాలు ఉన్నా వెంటనే రెండు రోజుల్లో తనకు తెలియ చేయాలని వెంటనే వాటి పరిష్కారానికి అన్ని విధాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి వెంట నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, నాయుడుపేట మండల వైయస్సార్‌సిపి మాజీ అధ్యక్షుడు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్ దువ్వూరు నారాయణ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకుడు కటకం జయ రామయ్య పాల్గొన్నారు.



## పేద వర్గాల ఆశాజ్యోతి కామరాజ్ నాడార్

### కామరాజ్ నాడార్ చిత్రపటానికి ప్రముఖులు నివాళులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా జనహృదయనేతగా, పేదబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకొని తమిళ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న సామాజిక తత్వవేత్త కామరాజ్ నాడార్ అని పలువురు ప్రముఖులు కొనియాడారు. ఆంధ్ర తమిళ్ సంఘం, నాడర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం పి.రామ్ కుమార్ నాడార్ సంయుక్త ఆధ్వర్యంలో కామరాజ్ నాడార్ 122వ జయంతి వేడుకలు సోమవారం లీలామహల్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, బిజెపి నేతలు భాను ప్రకాష్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, గుండాల గోపీనాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఆంధ్ర తమిళ్ సంఘం, నాడర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ బీసీసంక్షేమ నేతలతో కలిసి కామరాజ్ నాడార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అలాగే పేదలకు అన్నదానం చేశారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ కామరాజు నాడార్ ముఖ్యమంత్రిగా పిల్లల ఉన్నత విద్య కోసం ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి పుట్టినరోజు తిరుపతిలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. బిజెపి నాయకులు నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమిళనాడు ముఖ్యమంత్రిగా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉచిత విద్యను, ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల ప్రమాణాలను పెంచి "విద్యా పితామహుడుగా" తమిళనాడు ప్రజల చేత పిలవబడుతున్న కామరాజ్ నాడార్ రాజకీయ జీవితం నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయం కావాలన్నారు. బిజెపి నేత భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కామరాజు నాడార్ తమిళనాడు పేదలకు ఎన్నో వసతులు కల్పించి వారికి సేవలు అందించారని తెలిపారు. కామరాజు నాడార్ ఒక వ్యక్తి కాదు శక్తి, అని, పేద ప్రజలకు ఆంధ్రప్రదేశ్ తమిళ్ సంఘం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరంగా ఉందని , వారికీ ఎల్లప్పుడు మా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ తమిళ్ సంఘం రాష్ట్ర చీఫ్ సెక్రటరీ వీర కిరణ్ యాదవ్, స్టేట్ సెక్రటరీ ఈశ్వర్, జిల్లా ప్రెసిడెంట్ డి.పి ఆనంద్, జిల్లా సెక్రెటరీ కిరణ్ కుమార్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఏ విజయరాజన్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజ్ గౌడ్, డాక్టర్ ఎన్.ఆరుముగం పిలై తమిళ్ నాడార్ సంఘం, సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం

### డాక్టర్ చంద్రకళ



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** కలుషిత ఆహారం వల్ల తీవ్ర అస్వస్థతకు గురైన సుమారు 89 మంది గురుకులం విద్యార్థులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాల సూపరింటెంట్ డాక్టర్ చంద్రకళ తెలిపారు. శనివారం రాత్రి తయారుచేసిన చపాతీలను ఆదివారం ఉదయం తినడం, ఆదివారం మధ్యాహ్నం చికెన్‌తో భోజనం చేయడంతో చిన్నారుల ఆరోగ్యం దెబ్బతిన్నదని, కొంతమంది విద్యార్థులలో వాంతులు విరోచనాలు కనబడడంతో ఆదివారం రాత్రి సుమారు 30 మంది విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారని ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది మొత్తం వారికి అవసరమైన చికిత్సను అందించామని ఆమె తెలిపారు. ఈరోజు సోమవారం ఉదయం మరి కొంతమంది కూడా అస్వస్థతకు గురవడంతో 108 వాహనాల ద్వారా వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చి చికిత్సలు అందిస్తున్నామని ఆందోళన పడవలసిన అవసరంలేదని ఆమె పేర్కొన్నారు. కొంత మంది విద్యార్థులు మాత్రం ఇక్కడ అందిస్తున్న చికిత్సలకు ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో నెల్లూరు ప్రభుత్వవైద్యశాలకు తరలించామని వారు కూడా అక్కడ క్షేమంగా ఉన్నట్టు సమాచారం తెలిసిందని ఆమె తెలిపారు. విద్యార్థుల అస్వస్థత విషయం తెలుసుకున్న తిరుపతి జిల్లా కలెక్టర్, తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, నాయుడుపేట తహసిల్దార్ కళ్యాణి, నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్దన్ రెడ్డి, ఉపతహసిల్దార్ రాజేంద్రలు ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని చికిత్సలను పర్యవేక్షించాలని వారి సూచనల మేరకు విద్యార్థులను అనుక్షణం జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆమె హామీ ఇచ్చారు. రాబోవు వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తద్వారా అనేక రకాల వ్యాధులను అరికట్ట వచ్చని ఆమె పేర్కొ న్నారు. తమ శాఖ సిబ్బంది ద్వారా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపడతామని ఆమె పేర్కొన్నారు.

**CHANGE OF NAME**

**CHENCHAIAH NAIDU AMMU** (Old Name) R/o, 1-13, Bandarlapalli, Pullaiahgaripalle, Chandragiri, Tirupati DT AP. Have Changed My Name as **VUPPALAPATI AMMULU** (New Name), W/O.SUDHAKAR NAIDU

# ప్రతిరోజూ ప్రత్యేక డ్రైవ్ చేపట్టండి

## - సచివాలయ సిబ్బందికి మేయర్ శిరీష

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని, పరిసరాల, పరిశుభ్రతను పాటిస్తూ పారిశుద్ధ్య నిర్మూలనకై ప్రతిరోజు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని సచివాలయ సిబ్బందిని మేయర్ డాక్టర్ శిరీష ఆదేశించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ ఛాంబర్ నందు 27వ వార్డు సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వ్యాధులు నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నగర పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి పరిశుభ్రత పాటించే విధంగా అవగాహన కల్పించాలని తెలియజేశారు. రాబోయే వర్షాకాలం ప్రజలు డయేరియా, మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వంటి రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగర పరిధిలోని పెద్ద, చిన్న కాలువలు తరచూ శుభ్రం చేయించాలని, ఇంటి సమీపంలో నీరు నిలవకుండా చూడాలని, దోమలు వ్యాపించకుండా దోమల మందు పిచికారి చేయించాలన్నారు. అలాగే ప్రతిరోజు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని, ఇంటి పరిసరాలు, కాలువలు, శుభ్రంగా ఉంచుకుని, కాచిన వేడి నీళ్లు తాగాలని రోగాల



బారిన పడకుండా ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా డయేరియా, మలేరియా, డెంగ్యూ చికెన్ వంటివి ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నగరంలో ఇంటి వద్ద త్రాగునీరులో డ్రైనేజ్ కలుషితం అయినట్లు తెలిసిన వెంటనే నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కు నెంబర్ కు 0877-2256766 కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో సచివాలయ సిబ్బంది గోపాలకృష్ణ, పల్లవి, వాసు, మాధవి, హరిత, ఉష, రేవతి పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీతో టాస్క్ ఫోర్స్ ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎల్.సుబ్బారాయుడును టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పి శ్రీనివాస్ కలిశారు. ఈ మేరకు సోమవారం టాస్క్‌ఫోర్సు ఇంచార్జిగా సుబ్బారాయుడు బాధ్యతలు స్వీకరించిన ఆయనకు పుష్పగుచ్చాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు. టాస్క్ ఫోర్స్ పనితీరుపై ఎస్పీ శ్రీనివాస్ ఆయనకు వివరించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టడానికి తీసుకుంటున్న అంశాలు, విధులు గురించి తెలియజేశారు. త్వరలోనే పూర్తి స్థాయిలో అధికారులతో భేటీ నిర్వహించి ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టడానికి చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ భేటీలో డీఎస్పీ చెంచుబాబు, ఏసీఎఫ్ మురళి ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం పై వైకాపా విష ప్రచారం చేస్తోంది

## - టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ పాలన చూసి ఓర్వలేక వైకాపా అసత్య ప్రచారం చేస్తోందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల పేర్కొన్నారు. సోమవారం స్థానిక టీడీపీ జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సురేంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల లోపే హామీల అమలుకు శ్రీకారం చుట్టిందని 15 రోజుల్లోనే రూ 3 వేలు పెన్షన్లను 4 వేలు కు పెంచి సచివాలయ సిబ్బందిని ఇంటింటికి పంపి పంపిణీ చేయించింది, ల్యాండ్ టైటిలింగ్ అక్ట్ ను రద్దు చేసింది. ఉచిత ఇసుక విధానమును అమలు చేసింది, మహిళలకు



ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలుకు , అమ్మఒడి కి బదులు తల్లికి వందనం పేరిట విద్యార్థులకు ఏడాదికి 15 వేలు పంపిణి కి మార్గదర్శకాలకోసం చర్యలు చేపట్టిందని, కూటమి ప్రభుత్వం పై ప్రజలనుండి మంచి స్పందన వస్తుండటం తో జీర్ణించుకోలేక , అక్కసుతో , నెల తిరగకుండానే వైకాపా నాయకులు విష ప్రచారం మొదలు పెట్టి నీలి మీడియా లో తప్పుడు కథనాలు వ్రాయిస్తు దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు.తల్లికి వందనం లో తల్లి కి 15 వేలు ఇస్తారంట, ఎన్నికల ముందు ప్రతి విద్యార్థికి 15 వేలు ఇస్తానన్నారు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు, నెల అయింది ఉచిత బస్సు ఎక్కడ అంటున్నారు ,ఉచిత ఇసుక ఎక్కడ అంటున్నారు, అసలు ఆ పథకాల గూర్చి వైకాపా నాయకులు కు మాట్లాడే అర్హత ఉందా, ఈ ప్రశ్నలకు వైకాపా నాయకులూ సమాధానం చెబుతారా 2019 ఎన్నికలకు ముందు రూ 2వేలు పెన్షన్ 3 వేలు కు పెంచుతామని చెప్పి 3 వేలు ఎపుడు ఇచ్చారు, ప్రతి ఏడాధీ 250 పెంచుతూ 2024 చివర్లో మాత్రమే మూడు వేల రూపాయలు ఇచ్చారన్నారు. అమ్మఒడి ప్రతి ఇంటిలో ఇద్దరు విద్యార్థులకు ఇస్తామని హామీ ఇచ్చి చివరికి ఒకరికే పరిమితం చేయలేదా అది కూడా గెలిచిన తర్వాత ఎంత కాలం తర్వాత అమలు చేసారో గుర్తుకు చేసుకోవాలని, కేవలం పార్టీ ఉనికిని కాపాడుకోవటం, నాయకులు, క్యాడర్ ను నిలబెట్టుకోవడం కోసమే మొదటి నెలలోనే కూటమి ప్రభుత్వం పై వైకాపా నాయకులు, నీలి మీడియా ద్వారా విష ప్రచారం చేస్తున్నారన్నారు. వైకాపా నిర్వాకాలపై ఆత్మ విమర్శ చేసుకోండని తెలిపారు.

# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు





**తిరుమల, మేజర్ న్యూస్:** పలువురు ప్రముఖులు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు., తెలంగాణ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, తిరపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే సాంబశివరావు, భారత్ బయోటిక్ ఎండి ఎల్లా సుచిత్ర ,ఎల్లా కృష్ణలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# పూతలపట్టులో ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు

- రూ. 45లక్షలు విలువ చేసే 50 దివ్యచక్రవాహనాలు స్వాధీనం
- అధికారులు, సిబ్బందిని అభినందించిన చిత్తూరు జిల్లా ఎస్పీ

**ఐరాల, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాలు మేరకు చిత్తూరు డిఎస్పీ రాజగోపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో పూతలపట్టు ఇన్‌స్పెక్టర్ సుదర్శన ప్రసాద్ తన సిబ్బందితో మండలం పరిధిలోని రంగంపేట క్రాస్ వద్ద 14 వతేదీ ఆదివారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా నెల్లూరు జిల్లా ముది వార్తి వారిపల్లి గ్రామానికి చెందిన సంతోష్ (శివయ్య) కుమారుడు ముసళ్ళ సందీప్ సాయి అలియాస్ దొడ్ల సందీప్ (24) మోటార్ బైక్‌లో వచ్చి పోలీసులను చూసి పరారీ అవుతుండగా అతని మోటార్ బైక్ సంభందించిన పత్రాలు అడిగితే ఈ బైకు పూతలపట్టులో దొంగిలించినట్లు అంగీకరించాడు. దీంతో దొంగని పూతలపట్టు పోలీసు స్టేషన్‌కు తీసుకొని వెళ్లి విచారించగా గూడూరు, ఇందుకూరు పేట, నెల్లూరు రూరల్, బకారపేట, ఓజిలి, పీలేరు, తిరుపతి, పుల్లంపేట, శ్రీకాళహస్తి, పాకాల, పూతలపట్టు, కాణిపాకం మోటార్ బైకులు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో నిందితుడి నివాసానికి వెళ్లి దాసిపెట్టిన రూ. 45 లక్షల విలువ చేసే స్పెండర్ ప్లస్ 21 , పల్సర్ 7,యూనికర్న్ 4, రాయల్ ఎంఫీల్డ్ బుల్లెట్ 4, హీరో గ్లామవుర్ 11,హొండా సైన్ 2, పేషన్ ప్రో 1,మొత్తం 50 దివ్యచక్రవాహనాల ను స్వాధీనం చేసు కొని సందీప్‌పై మోటార్ సైకిల్ దొంగతనం కింద పూతలపట్టు ఇన్‌స్పెక్టర్ సుదర్శన ప్రసాద్ కేసు నమోదుచేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. మోటార్ సైకిల్ దొంగను చాకచక్యంగా పెట్టుకొన్న పోలీసు అధికార్లుకు,సిబ్బంది ని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.





# ఏర్పేడు ప్రమాద ఘటనపై స్పందించిన రవాణా శాఖా మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రవాణా శాఖా మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఏర్పేడు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రహదారి ప్రమాదం గురించి రీజనల్ జెటిసి బసిరెడ్డి ద్వారా వివరాలు తెలుసుకొని, ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించి ప్రమాదం జరగడానికి గల కారణాలను తెలపాలని ఆదేశించారు. మంత్రి



ఏర్పేడు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న రవాణా శాఖ అధికారులు

ఆదేశానుసారం జేటిసి బసి రెడ్డి, శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ అధికారి దామోదర నాయుడు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదం గురించి రీజనల్ జేటిసి బసి రెడ్డి మాట్లాడుతూ డ్రైవరు అతి వేగంగా నిర్లక్ష్యంగా వాహనం నడపడం వలన ప్రమాదము జరిగినట్లు తెలుస్తోందని తెలిపారు. మంత్రి విజయవాడ నుండి ఈ ప్రమాదాన్ని గురించి విచారించారని, అతివేగంగా మరియు నిర్లక్ష్యంగా వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని చెప్పారు. మోటారు వాహనాల తనిఖీ అధికారి దామోదర నాయుడు మాట్లాడుతూ అతి వేగంగా వాహనాలు నడపడం, రహదారి నియమాలు పాటించక పోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం మరియు సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. వాహన డ్రైవర్లు వాహనము నడిపేటప్పుడు రహదారి నియమ నిబంధనలు పాటించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎస్పీకి సుగుణమ్మ శుభాకాంక్షలు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్పీ ఎల్ సుబ్బారాయుడుకు తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, మునిశేఖర్ రాయల్, టిడిపి నాయకులు ఖాయం వెంకటరత్నం, ఆముదాల తులసి రామ్ పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎం పవన్‌తో ఎమ్మెల్యే ఆరణి భేటీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భేటీ అయ్యారు. సోమవారం జనసేన ప్రజా ప్రతినిధులు సమావేశం మంగళగిరిలో పవన్‌కళ్యాణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి, ప్రజా ప్రతినిధులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శాలువతో సత్కరించి కూరగాయల బుట్టెను అందజేశారు.





## కలెక్టర్‌ను కలిసిన నూతన ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎల్ సుబ్బారాయుడు సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పుష్పగుచం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా సేవకు ప్రతిరూపంగా నిలుస్తా

- ఎంపీ విధుల విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తా
- నా..చిత్తూరు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా
- అభినందన సభలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ
- ప్రసాద్ రావుని ఘనంగా సత్కరించిన ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ అధికారులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రజా సేవకు ప్రతిరూపంగా నిలుస్తానని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మల్ల ప్రసాదరావు తనపై నమ్మకం ఉంచి, అత్యంత మెజారిటీతో గెలిపించిన నా చిత్తూరు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. తమ మిత్రుడు, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును ఐఏఎస్, ఐపిఎస్,ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ అధికాలు హైదరాబాదులో ఘనంగా సత్కరించారు. చిత్తూరు ఎంపీగా భారీ మెజారిటీతో గెలుపొంది., చట్టసభల్లో అడుగుపెట్టిన ప్రసాద్‌రావుని అభినందించారు. ఐఆర్ఎస్ అధికారిగా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించి, ఆ పదవికే వన్నె తెచ్చి, క్రమశిక్షణకు నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన ప్రసాద రావు ఆధునిక సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తారని ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ అధికాలు కొనియాడారు. దగ్గుమళ్ళ ప్రసాదరావుని, చిత్తూరు పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకున్న చిత్తూరు ఉమ్మడి జిల్లా ప్రజలు అదృష్టవంతులు అన్నారు. ప్రసాద్ రావు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మరిన్ని పదవులను అలంకరించాలని వారి కాంక్షించారు. అనంతరం చిత్తూరు ఎంపి మాట్లాడుతూ ప్రజల ఆశయానికి అనుగుణంగా, నిస్వార్ధంగా సేవలందించినప్పుడే, ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేయగలమన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తనకు స్ఫూర్తి ప్రదాత అని చెప్పిన శ్రీ ప్రసాద్ రావు ..., ఆ మహనీయుని అడుగుజాడల్లో నడిచి, ప్రజలకు సేవ చేయాలన్నదే తన జీవిత సంకల్పం అన్నారు. చిత్తూరు పార్లమెంటు సభ్యునిగా తన విధుల విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తానన్నారు. ఎంపీ అంటే ఎలా ఉండాలో తెలియచేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచిన చిత్తూరు ఉమ్మడి జిల్లాల ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని శ్రీ ప్రసాదరావు చెప్పారు. ప్రజా ప్రయోజనాలను, జిల్లా ప్రయోజనాలను సాధించడంలో ముందుంటానన్నారాయన.


మాట్లాడుతున్న ఎంపీ దగ్గు మల్ల ప్రసాదరావు

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యం

- ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి అకుంఠిత దీక్షతో పని చేసే నాయకుడు చంద్రబాబు
- ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అవసరాలకు ప్రజాప్రతినిధిగా నేను ఎప్పుడూ ముందుటా
- పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్

**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడమే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రధాన లక్ష్యమని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ తెలియజేశారు. సోమవారం యాదమరి మండలం, కాశిరాల గొల్లపల్లె జడ్పీహెచ్ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందజేశారు. ముందుగా కాశిరాళ గొల్లపల్లె జెడ్పీహెచ్ పాఠశాల వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే మురళిమోహన్‌కి మండల నాయకులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం అందించారు. ఎన్‌సిసి విద్యార్ధులు ఎమ్మెల్యేకు గౌరవ వందనం చేశారు. అనంతరం పాఠశాల ప్రయోగశాలకు అవసరం అయ్యే వస్తువులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా కాశిరాళ్ళ గొల్లపల్లె జెడ్పిహెచ్ పాఠశాల్లో విద్యార్థులు నృత్యం చేసి అలంకరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మురళిమోహన్ ప్రసంగిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందజేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడం కోసం గ్రామీణ ప్రాంత ప్రజలు కలిసి రావాలని ఎమ్మెల్యే మురళిమోహన్ కోరారు. చదువు ఒక వ్యక్తి యొక్క సంపూర్ణ వ్యక్తిత్వ, వికాసానికి ఉపయోగపడే సాధనమని నిరూపిస్తున్న ప్రయోగశాలు ప్రభుత్వ పాఠశాలలన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి అకుంఠిత దీక్షతో సీఎం నారా చంద్రబాబు పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అవసరాలు తీర్చే విషయంలో నేను ప్రజాప్రతినిధిగా ఎప్పుడూ ముందు ఉంటానని ఎమ్మెల్యే మురళిమోహన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్, మండల నాయకులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





# రాష్ట్ర మంత్రులకు శివయ్య తీర్థప్రసాదాలు

- తెలుగుదేశం నేత ఎం సుబ్బయ్య

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వెలగపూడి సచివాలయంలో గిరిజనుల రాష్ట్రఅధ్యక్షులు పార్లమెంట్ అధ్యక్షులు నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాల్గొని గిరిజనులకు విద్య,వైద్య మౌలిక వసతుల విషయంలో త్వరలోనే పరిష్కరిస్తాను హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం సుబ్బయ్య శ్రీకాళహస్తి స్వామి వారి తీర్థ ప్రసాదాలు రాష్ట్ర మంత్రివర్యులు శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి అందజేయడం జరిగింది.

# టీటీడీ ఈఓను కలిసిన జిల్లా ఎస్పీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** టిటిడి ఈవో జె.శ్యామల రావు ను జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు కలిశారు. ఈ మేరకు సోమవారం ఈవో క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ పుష్పగుచ్ఛాన్ని అందించి మర్యాదపూర్వ కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు.



# మహారుద్ర హెూమం పూర్ణాహుతిలో ఎమ్మెల్యే కలికిరి

**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం, బంగారు పాళ్యం మండలం, మొగిలి దేవస్థానంకు సమీపంలోని దేవరకొండ శివపార్వతుల గోశాలో నిర్వహిస్తున్న చాతుర్మాస మహాయాగం ఐదోవ రోజు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సోమవారం ఉదయం చాతుర్మాస మహా యాగంకు పలమనేరు ఎమ్మెల్యే యన్.అమరనాథ్ రెడ్డితో పాటుగా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ గారు హాజరై మహాయాగంలో పాల్గొన్నారు. ముందుగా శివపార్వతుల గోశాల వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే మురళిమోహన్ గారికి యాగం నిర్వహుకులు శ్రీనివాస శర్మ, అర్చకులు స్వాగతం పలికారు. ఐదోవ రోజు చాతుర్మాస మహా యాగంలో భాగంగా నిర్వహించిన అష్టోత్తర మృత్తికాలింగ, పుట్టమన్నుతో చేయబడిన108 శివలింగాలకు రుద్రాభిషేకం, బిల్వార్చన, రుద్రహెూమము, పంచసూక్త హెూమము, మహా పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం శివపార్వతుల గోశాలలో ఎమ్మెల్యే మురళిమోహన్ ను వేద పండితులు వేద ఆశీర్వాదం అందించి స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం దేవకొండ శివాలయంను ఎమ్మెల్యే మురళిమోహన్ సందర్శించి ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శివపార్వతులను దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. ఎంతో విశిష్టత కలిగిన దేవరకొండ శివాలయం అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసిన ఆయన, ఆలయంకు అవసరం అయ్యే సౌఖర్యాలు ఏర్పాటు చేస్తామని, భక్తుల సౌఖర్యాలపై దృష్టి పెడుతామని పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్ తెలిపారు.



## రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టండి : జనసేన



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతో అవసర మయ్యే రేషన్ బియ్యంని అమ్ముకోవడం పాపం అంటున్న జనసేన నాయకులు. ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర విచారణ చేపట్టాలని నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్ర శేఖర్ రావు కోరారు. గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం నియో జక వర్గంలోని మండలాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించడంతో పాటుగా పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా పై జనసేన పార్టీ నాయకులు పలు సమాచారం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు కేంద్రంగా గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా చెన్నైకు రేషన్ బియ్యం యాథేచ్ఛ గా తరలిందని అందుకు పలు శాఖల అధికారులు సహకరించారన్న ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించడంతో రేషన్ బియ్యం అక్రమ రవాణా విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా లో సూత్రదారులైన స్మగ్లర్లు,అధికారుల గుట్టు రట్టు కావాలంటే సమగ్ర విచారరణ జరగాలని అందుకు సంభందించి ఉన్నత అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశం లో జనసేన పార్టీ నాయకులు నాగార్జున, సాయి కిరణ్, వేణు, సుమన్, సాయి పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



**వి.కోట మేజర్‌న్యూస్ :** ప్రతినిత్యం అనేక సేవా కార్యక్రమాలు చేసే అంతర్జాతీయ సేవా సంస్థ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్ మరోసారి నెలవారి అన్నదాన సేవా కార్య క్రమంతో ముందుకొచ్చింది. స్థానిక కేజీఎఫ్ బస్టాండ్ వద్ద సోమవారం మధ్యాహ్నం లయన్స్ క్లబ్ సభ్యులు ప్రతినెలా 15వ తేదీ తమ జన్మదినోత్సవాలను పురస్కరించుకుని చేసే అన్నదాన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సేవా కార్యక్రమం జూలై నెలలో పుట్టిన రోజు జరుపుకునే గౌరవ లయన్ జిఎంటి డా.సురేంద్ర గౌడ, లయన్ కృష్ణమూర్తి ,లయన్ బివి మంజునాథ్, లయన్ హరి, లయన్ చిన్నరెడ్డి, లయన్ మునివెంకటరెడ్డిల సహకారంతో జరిగిందని వారు తెలిపారు. సహకరించిన కెఎమ్ సీనప్ప ,సోమశేఖర్లకు క్లబ్ పీఎస్టీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు పి ఆర్ ధీరజ్ మాట్లాడుతూ 800 మందికి అన్నదానం చేయడం జరిగిందని, అన్ని దానాలకన్న అన్నదానం గొప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఎన్ఆర్ లోకేష్, క్లబ్ కార్యదర్శి మురుగేష్, కోశాధికారి లక్ష్మణ్ చౌదరి ,ఉపాధ్యక్షులు డా.ఏ కే .తమీమ్ ,బి.వి.తుకారాం, సర్వీస్ కమిటీ చైర్మన్ సుబ్బారెడ్డి, ఇతర లయన్ సభ్యులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి స్కూటర్ బోల్తా... వ్యక్తి మృతి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాయల చెరువు కట్ట నెత్త కుప్పం ప్రధాన రహదారి ఎన్ ఆర్ కమ్మపల్లి భారతం మిట్ట సమీపంలో సోమవారం స్కూటర్ అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన లో నెత్త కుప్పం హరిజనవాడకు చెందిన గోపి ( 36) మృతి చెందాడు. స్థానికుల వివరాల మేరకు నెత్త కుప్పం హరిజనవాడకుచెందిన గోపి కుప్పం బాదురు లో ఒక హోటల్లో పనిచేస్తున్నాడు, హోటల్ లో పని చేసేందుకు ఉదయం ద్విచక్రవాహనం పై వెళ్ళుతుండగా ఎదురుగా వస్తున కారును తప్పించబోయి ప్రమాదవశాత్తు గోపికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు 108 వాహనంలో రుయాకు తరలిస్తుండగా తిమ్మరాజు పల్లి వద్ద మృతి చెందినట్లు 108 సిబ్బంది నిర్ధారించారు.

## ఈ మలుపు.. మృత్యువుకు దారి చూపుతుంది...

**- సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి...**



**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుపల్లి పంచాయతీలో గల నూతకుంటపల్లిబివేప కుప్పం రహదారి మలుపు ప్రమాదకరంగా మారింది. ఈ ప్రమాదకర మలుపులో ఎలాంటి సూచిక బోర్డులు లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నుతుకుంటపల్లి నుండి వేప కుప్పం గ్రామం మీద తిరుపతికి నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారిలో వెళ్తంటాయి. ద్విచక్ర వాహనం నుండి లారీల వరకు వేలాదిగా వెళ్ళే ఈ రహదారిలో నుతు కుంటపల్లి మలుపు వద్ద పెద్ద మలుపు ప్రమాదకరంగా ఉంది ఇక్కడ రాత్రుల్లో ఈ మలుపు అస్సలు కనబడక నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ మలుపుకు సంబంధించి సూచిక బోర్డులు సైతం లేకపోవటంతో కొత్తగా వచ్చే వాహనాలు ఇబ్బందులు గురి కావడంతో పాటు అదుపు తప్పే ప్రమాదం లేకపోలేదు. కొద్దిగా స్పీడు గా వచ్చే వాహనాలు సైతం ఈ మలుపు వద్ద కంట్రోల్ చేయలేక డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తే కనీసం సూచిక బోర్డులను గమనించి స్పీడు తగ్గించి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించే అవకాశం లేకపోలేదు. దీంతో పాటు మలుపు వద్ద ఎలాంటి విద్యుత్ దీపాలు లేకపోవడంతో రాత్రుల్లో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అదేవిధంగా స్పీడు బ్రేకర్లు సైతం ఏర్పాటు చేసి వాటికి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని నూతుకుంటపల్లి, వేప కుప్పం గ్రామస్తులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని స్థానికులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఉద్యోగుల వెల్ఫేర్ ఫండ్ పునరుద్ధరించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ ఉద్యోగుల సంక్షేమ నిధి(వెల్ఫేర్ ఫండ్)ని పునరుద్ధరించాలని టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ అన్నారు. సోమవారం టీటీడీ పరిపాలనా భవనంలో వెల్ఫేర్ కమిటీ, ఉద్యోగ సంఘ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ పలు నిర్ణయాలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. టీటీడీ ద్వారా వెల్ఫేర్ ఫండ్‌లోని లోటును మ్యాచింగ్ గ్రాంట్ రూపంలో చెల్లించి వెల్ఫేర్ ఫండ్ ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ ఫండ్ రికవరీ రూ.45 నుంచి రూ.200 వరకు పెంచి ఈ స్కీమ్‌ను కొనసాగించాలని కోరారు. చనిపోయిన, పదవీ విరమణ పొందిన వారికి దాదాపు మూడేళ్లుగా చెల్లింపులు నిలిపేశారని.. తక్షణమే చనిపోయిన.. పదవీ విరమణ పొందిన వారికి గతంలో చెల్లించిన విధంగా వెల్ఫేర్ ఫండ్ బకాయిలు చెల్లించాలని డిమాండు చేశారు. ఉద్యోగి సర్వీస్‌ను బట్టి భవిష్యత్తులో వెల్ఫేర్ ఫండ్ ఎక్కువగా వచ్చే విధంగా స్లాబులు నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల నుంచి 2022 ఆగస్టు నుంచి నిలిపేసిన వెల్ఫేర్ ఫండ్ రికవరీని తిరిగి పునరుద్దరించాలన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు గోవిందరాజన్(డిప్యూటీ ఈవో) ఆనందరాజు(డిప్యూటీ ఈవో), ఉపాధ్యక్షులు సునీల్ కుమార్ యాదవ్, కార్యదర్శి శ్రీహరి, కోశాధికారి రేఖ, సభ్యులు వంకీపురం పవన్, అశోక్ కుమార్, విశ్వనాథ్, సారిక, బాబు, తేజేశ్వర్ రెడ్డి, ఈశ్వర్ నాయక్, ఉద్యోగ సంఘ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కుప్పం కొత్తపేట శికారి కాలనీ జడ్పీ హైస్కూల్‌లో సోమవారం ఘనంగా వనమహోత్సవం కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్-ప్రిన్సిపాల్ డా ఎస్.బాస్కరన్ ముఖ్య అతిథిగా పాల్గొని పాఠశాల విద్యార్థులతో కలసి స్కూల్ ఆవరణములో మొక్కలు నాటారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, నేటి పారిశ్రామికీకరణ యుగంలో, పర్యావరణం గురించి ఆలోచించడం చాలా ముఖ్యం, ఎందుకంటే కొన్ని దశాబ్దాలుగా చెట్ల ను విచక్షణారహితంగా నరికివేయడం వల్ల పర్యావరణం దిగజారిపోయిందిని, దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ వ్యవస్థలో వేగంగా మార్పులు కనిపిస్తున్నాయని, ప్రపంచం మొత్తం క్షీణిస్తున్న పర్యావరణ సమతుల్యత పెరుగుతున్న కాలుష్యంతో పోరాడుతోంది ని, ఈ తీవ్రమైన సమస్యలను అధిగమించడానికి ఏకైక మార్గం ప్రపంచవ్యాప్తంగా పర్యావరణాన్ని పచ్చగా మార్చడం. చెట్ల సంరక్షణపై ప్రజల్లో అవగాహన ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుంది ని దీనికోసం సరైన, సమర్థవంతమైన పరిష్కారాలు అవసరమని పేర్కొన్నారు. ప్రకృతిని ప్రేమిస్తూ, పరిరక్షిస్తూ, ప్రకృతితో కలిసి జీవనం సాగిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని, విచక్షణ మరిచి మనిషి తన అవసరాలు తీర్చుకోవడమే లక్ష్యంగా సాగిస్తున్న కార్యకలాపాలు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. అకాల వర్షాలు, కరువు కాటకాలు, వరదలు, పలు జీవజాతుల అంతర్ధానం, భూతాపం, సముద్రమట్టాల పెరుగుదల, రుతువుల్లో అవాంఛనీయ మార్పులు వంటి ప్రతికూల పరిస్థితులు మానవాళిని ప్రమాదంలోకి నెడుతున్నాయని పేర్కొన్నారు. ఈ వైపరీత్యాలు ఇలాగే సాగితే మానవాళి మొత్తం వినాశనం దిశగా పయనించే రోజు ఎంతో దూరంలో లేదని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యాచరణకు తోడు విద్యార్థులు కూడా పర్యావరణ పరిరక్షణకు పూనుకున్నప్పుడే ఆశించిన లక్ష్యాలు సాధ్యమవుతాయని అయన పేర్కొన్నారు. పచ్చదనం పెంపుదలకు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒకరూ కలిసి రావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమములో ఎన్ఎస్ విభాగం కోఆర్డినేటర్ మాధవన్ మరియు ఎం. గంగాధరన్, హైస్కూల్ హెడ్ మాస్టర్ జి. గురుప్రసాద్ నాయుడు, ఉపాధ్యాయులు శివాచారి, ఎ. కోదండ రామిరెడ్డి, పిఆర్‌ఓ ప్రవీణ్ కుమార్ విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ వాలింటర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.




# జీపీఎస్ నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తూ గత ప్రభుత్వం ఏకపక్షంగా రూపొందించిన జీవో నెంబర్ 54 గ్యారెంటీ పెన్షన్స్ స్కిం కు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహా సంఘ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు సోమవారం ఏబిఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా రూపొందించిన జిపిఎస్ ను ప్రస్తుత ప్రభుత్వంలోని పెద్దలు కూడా తీవ్రంగా వ్యతిరేకించిన విషయాన్ని గుర్తు చేశారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రస్తుత ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉన్నట్లయితే ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకొని సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 54 కు గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అధికారక ముద్ర వేయటం ద్వారా సిపిఎస్ ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పటివరకు దాచిపెట్టుకున్న 10% నిధులపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి పెత్తనం వస్తుందని, ఈ నిధుల భద్రతపై ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలలో తీవ్రమైన ఆందోళన నెలకొని ఉన్న విషయాన్ని ఏబీఆర్ఎస్ఎం గుర్తు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పునర్ ఆలోచించి వెంటనే జిపిఎస్ నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరారు.

# బీసీల పోరాటయోధుడు కేసన శంకర్రావు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బీసీల అభ్యున్నతకు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు బీసీల పోరాటయోధుడని జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు కల్లూరి నాగరాజు గౌడ్ కొనియాడారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరి నాగరాజ గౌడ్ ఆధ్వర్యంలో కేసన శంకర్రావు పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుయా ఆస్పత్రి వద్ద సుమారు 500 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్, నాయకులు మధుఆచారి, అలగాని బాబు గౌడ్, సుబ్రమణ్యం, జగదీష్, నాగేంద్ర, మహేష్, మురళి గౌడ్, యశోద పాల్గొన్నారు.



## శ్రీ కొండమల్లీశ్వర స్వామికి విశేష పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండ లంలోని డిఆర్ఎన్ కండ్రిగ సమీపంలో అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండమల్లీ శ్వర స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు చేశారు. స్వామివారికి పాలాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పంచముఖ శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.



## ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి త్రిబుల్ ఐటీకి ఎంపిక



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న రాజా కుమార స్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న త్రిబుల్ ఐటీ ప్రవేశ పరీక్షల్లో చైతన్య ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు తెలిపారు. సందర్భంగా ఎంపికైన చైతన్ వారి తల్లిదండ్రులను మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్ మనోజ్ కుమార్ అభినందించారు. త్రిబుల్ ఐటీలో ప్రవేశం పొందితే ఆరు సంవత్సరాలు ఉచిత విద్య ప్రభుత్వం ఇటువంటి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు.

## రేషన్ డీలర్ల వివరాలు ఇవ్వండి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని రేషన్ డీలర్లు ఎంతమంది రాజీనామా చేశారు. వారి వివరాలు ఇవ్వాలని డిప్యూటీ తహసీల్దార్ కళ్యాణి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆమె విఆర్ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీకోసంలో నమోదైన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. సర్టిఫికెట్లు పెండింగ్లో లేకుండా చూసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్ఐ రమా సాయి, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణి

## నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటుకు కొరియా బృందంను కలిసిన ఎమ్మెల్యే థామస్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారని గత ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగింది. నియోజకవర్గంలో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి తమ వంతు కృషి చేస్తామన నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వివిఎస్ థామస్ జపాన్ బృందంతో తమ నియోజకవర్గంలో నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారని మీ సహకారంతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే నిరుద్యోగ సమస్య తీరుతాయని వారి దృష్టికి తీసుకొని వెళ్లడంతో సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. కొరియా బృందం నియోజకవర్గంలో పర్యటించి పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఏ ప్రభుత్వం కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయలేదని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పరిశ్రమ ఏర్పాటు చేస్తే నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య కొంతవరకు తీరుతాయని తెలిపారు. నిరుద్యోగులు ఎమ్మెల్యేకి రుణపడి ఉంటామన్నారు.

## విద్యతోనే జ్ఞానం సమపార్జున

**మంగళం, మేజర్‌న్యూస్:** విద్యతోనే జ్ఞానం సమపార్జున చేకూరుతుందని, విద్య తోనే ఉన్నత స్థాయికి వెళ్లవచ్చునని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. తిరుపతి మంగళం పంచాయతీలోని మంగళం ట్రెండ్స్ స్కూలు నందు సోమవారం ఆయన నూతన స్కూలు భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు చెడు అలవాటులకు లోను కాకుండా, కష్టపడి చదవాలని, ఐఏఎస్, ఐపీఎస్, లేదా రాజకీయ నాయకుడు కావాలన్నా చదువుతో పాటు జ్ఞాన సమపార్జున ఉండాలన్నారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, లీడర్షిప్ కలిగి ఉండాలన్నారు. అనంతరం ట్రెండ్స్ స్కూల్లో 2024 సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా నగద ప్రోత్సహకాలను అందించడం జరిగింది. అనంతరం స్కూల్ ఉపాధ్యాయ బృందం స్కూల్లో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, కచ్చితంగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఇఓ, డిఐఈఓ, ఎంఈఓ, ఎంపీడీవో, ఉపాధ్యాయులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రదాన రహదారులన్నీ శుభ్రంగా ఉండాలి : కమిషనర్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో ప్రదాన రహదారులు శుభ్రంగా ఉండాలి, రోడ్డు పక్కన, కూడళ్లలో ఎక్కడా వ్యర్థాలు కనిపించరాదని కమిషనర్ డా. జె అరుణ స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ నగరంలోని పలు ప్రదాన రహదారులు, కూడళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగరంలోని కొంగారెడ్డిపల్లె నుండి కలెక్టరేట్ వరకు ఉన్న ఫారెస్ట్ రోడ్లో జరుగుతున్న గ్యాంగ్ వర్క్ పనులను తనిఖీ చేశారు. రోడ్డు పక్కన పిచ్చి మొక్కలను, మళ్లకంపలను పూర్తిస్థాయిలో తొలగించాలని, ఎక్కడా మట్టి దిబ్బలు, ఇతర వ్యర్థ పదార్థాలు లేకుండా చూడాలన్నారు. గ్యాంగ్ వర్కులను క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా రహదారులను శుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. గ్యాంగ్ వర్కుల నిర్వహణ, యాక్షన్ ప్లాన్ అమలుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్షాలు, సీజనల్ వ్యాధులు విజృంభించేందుకు అవకాశాలున్న నేపథ్యంలో పారిశుద్ధ్యం విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం కనిపించరాదన్నారు. ప్రజారోగ్య విభాగం అధికారులు సమన్వయంతో పనిచేయడం ద్వారా క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులు సకాలంలో పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్లు లోకానాధం, అమర్నాథ్ రెడ్డి, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.



ప్రధాన రహదారుల సమీపంలో వారి సుధీ పనులను పర్యవేక్షిస్తున్న నగర పాలక సంస్థ కమిషనర్ అరుణ

## రేపు ప్రజాప్రతినిధుల సన్మాన సభను జయప్రదం చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కురబ, కరుమ, కురువ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17న బుధవారం ఉదయం 10 గంటలకు పాత తిరుచానూరు రోడ్డులోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించే కురుబ సామాజిక వర్గ ప్రజాప్రతినిధుల సన్మాన సభను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జె.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సన్మాన సభకు హర్యాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ. కేంద్ర మంత్రి ఎస్పీ. సింగ్ ఒగేల్, కర్ణాటక మాజీ మంత్రి హెచ్.ఎం.రేవ్వన్నతో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రజాప్రతినిధులు సుమారు 20 మంది హాజరువుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధుల సత్కారం చేపట్టడంతో పాటు కురుబలకు పలు నామినేటెడ్ పదవులు కల్పించి రాజకీయ ఎదుగుదలకు తగిన చర్యలు తీసుకునేలా వారి దృష్టికి తీసురానున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర రాజధానితో తమకు సంబంధం లేకుండా తిరుపతి, శ్రీకాళహస్తి ప్రాంతాలలో తమ కురుబ సంఘం భవనానికి స్థలం కేటాయింపు కల్పించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని కురుబ, కురుమ, కురువ సంఘం ప్రతినిధులు కుల బంధువులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీ కురబ, కురుమ, కురువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెడ్డికుమార్, నాయకులు ఎం.రెడ్డెప్ప, రమేష్, యువజన నేత శ్రీనివాసులు, మల్లి, నాగసుబ్బయ్య, రామాంజలు పాల్గొన్నారు.



## గత ప్రభుత్వం చేసిన తప్పులు మీరు చేయొద్దు

**- సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి**



వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, వరదయ్యపాలెం మండలంలో సిపిఐ నియోజకవర్గ స్థాయి కార్యవర్గ సమావేశం దొడ్డి సిద్దలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పులు కూటమి ప్రభుత్వం చేయొద్దని, అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా చేయాలని,ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 22వ తేదీన తిరుపతిలో సిపిఐ పార్టీ విస్తృత సమావేశం జరుగుతుందని,ఆ సమావేశాన్ని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంబాకం చిన్నిరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం సత్యవేడు నియోజకవర్గం కార్యదర్శి కత్తి ధర్మయ్య,కాతారి తరుణ్ కుమార్, చంద్ర, మురళి, బాల గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని తెలుగుగంగా సరస్వతి బాయ్ హైస్కూల్ లో 2023-24 లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎస్ఎంఆర్ ఫౌండేషన్ ద్వారా బహుమతుల ప్రధాన ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి. శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సివి నాయుడు. శ్రీకాళహస్తి పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

## సంక్షేమ హాస్టల్లో శానిటేషన్ పరిశీలన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టర్ సూచనలతో శ్రీకాళహస్తి పట్టణంలో బి.సి. ఎస్.సి. హాస్టల్స్ ను కమిషనర్ ఎం. రమేష్ బాబు ఆదేశముల మేరకు సోమవారం డిప్యూటీ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీరు ఆర్. లలిత, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇ శ్రీనివాసులు తనిఖీ చేశారు. హాస్టల్స్ లో శానిటేషన్ , మంచి నీటి వసతికి సంబంధించి పరిశీలించారు. మంచి నీటి, బోరు యొక్క శాంపిల్స్ ను సేకరించి పరిశీలనకు పంపడము జరిగింది. తనిఖీ కార్యక్రమములో డిప్యూటీ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీరు ఆర్. లలిత, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇ. శ్రీనివాసులు, పి. హెచ్ మేస్త్రి శ్రీకాంత్, ఉదయ్, సచివాలయం సిబ్బంది చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## మొహరం వేడుకల్లో టీడీపీ మహిళ నేత రిషితారెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పానకల్ దర్గా వీధిలో హజరత్ జిమ్లేష పీర్ దర్గా వద్ద సాంప్రదాయంగా వస్తున్న పీర్ల పండుగలో భాగంగా శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పీర్లు ఊరేగింపు జరిగే కార్యక్రమంలో ప్రత్యేక ఫాతిహా పూజలు చేసి స్వామివారికి నైవేద్యంగా పానకం షర్బత్ మరియు దర్గాలో చాదర్ సమర్పించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ పీర్లును దర్శనం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి సయ్యద్ అహ్మద్. దర్గా నిర్వాహకులు దర్గా సయ్యద్ బాబా. ఫరీద్ ఆధ్వర్యంలో దర్గా ఉరుసు కమిటీ పర్యవేక్షణలో ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు. కన్వీనర్స్ ఎంఎస్ జమ్రుద్ బాదుషా. గరికపాటి రమేష్ బాబు. గుమ్మల్ల రాజేశ్వరరావు. రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షాకీర్ అలీ. బిసి సెల్ అధ్యక్షులు 32 వ వార్డు ఇన్చార్జి పోలూరు శ్రీనివాసులురెడ్డి. పట్టణ మైనారిటీ అధ్యక్షులు షేక్ షఫీ. రేణుక దేవి. సుమతి. 32వ వార్డ్ మైనార్టీ నాయకులు షేక్ షఫీ. రూకేష్ కుమారి. షేక్ ఖాదర్. షేక్ అస్మత్. మహమ్మద్. అన్సర్. కాలేశా. మధురెడ్డి. ది స్కూల్ భావజాన్. రహీం ఖాన్. తిరుపతి ఆటోనగర్ యూనియన్ అధ్యక్షులు షేక్ జిమ్లేష. షాహి అమీన్. కుప్పారావు. ఉదయ భాస్కర్. కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాదయాత్రకు తరలిరండి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తూరు గ్రామం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నేడు జరగబోవు తిరుమల పాదయాత్రకు మండలంలోని టిడిపి జనసేన బిజెపి నాయకులు భారీ ఎత్తున తరలి రావాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొత్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్ సంచి కృష్ణయ్య యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యధిక మెజారిటీతో గెలిచిన సందర్భంగా అలాగే సూళ్లూరుపేట నియోజకవర్గంలో తొలి మహిళ ఎమ్మెల్యేగా డాక్టర్ నెలవల విజయ్ గెలిచిన సందర్భంగా కొత్తూరు గ్రామం నుండి తిరుమల తిరుపతి శ్రీవారి సన్నిధి వరకు పాదయాత్ర జరుగునున్నట్లు వారు తెలిపారు.

# ప్రతి ఒక్క ఫిర్యాదుకు జవాబుదారిగా ఉండాలి

**కమిషనర్ అదితి సింగ్**

**తిరుపతి నగరపాలక సంస్థ, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో నెలకొన్న సమస్యలపై, ప్రజల నుండి వస్తున్న ప్రతి ఒక్క పిర్యాధులపై అధికారులు జవాబుదారిగా వుండాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ ఐఏఎస్ అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం మీ కోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కమిషనర్ అదితి సింగ్ ప్రజల నుండి పిర్యాధులను, వినతులను స్వీకరించారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మాట్లాడుతూ శ్రీనివాస సేతుపైనే కాకుండా క్రింది భాగంలో వేయాల్సిన రోడ్లను, బ్యూటిఫికేషన్ పనులను ఆప్కాస్ సంస్థ ఇంకా పూర్తి చేయాలేదని, గడిచిన మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పనులపై విచారణ చేయాలని, తాను ఇంతకు మునుపే తెలియజేసిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కోరడం జరిగింది. 19వ డివిజన్ కార్పొరేటర్ ఆరణి సంధ్య వినతిపత్రం ఇస్తూ ఎమ్మార్వో ఆఫీస్, జి.ఎస్.టి ఆఫీస్, ఏ.ఆర్ పోలీస్ గ్రౌండ్, భాస్యం ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు పూర్తిగా పాడైనాయని, పరిశీలించి కొత్తగా నిర్మించాలన్నారు. 25వ డివిజన్ కార్పొరేటర్ నరసింహాచారి వినతిపత్రం ఇస్తూ ఆర్.సి రోడ్డు నందు రైల్వే బ్రిడ్జ్ వద్ద రోడ్డు నిర్మాణం, మంచినీళ్ళగుంట ప్రక్షాళన చేయాలని, కర్మకాండలు జరుపుకునేందుకు నూతన భవనం నిర్మించాలని, 25వ డివిజన్లో సమస్యలను పరిష్కారించాలని కోరడం జరిగింది. 31వ డివిజన్ కార్పొరేటర్ సి.కె.రేవతి వినతిపత్రం ఇస్తూ చిన్న బజారు వీధి, జ్యోతి థీయేటర్ సర్కిల్, బొమ్మగుంట, ఐ.ఎస్. మహాల్ సర్కిల్ ప్రాంతాల్లో కాలువలు పూర్తిగా పాడైపోయాయని తెలుపగా అన్ని సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపారు. ప్రజల నుండి వచ్చిన పిర్యాధులను, వినతులను కమిషనర్ స్వీకరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అధికారులతో చర్చించి, సమస్యలను పరిశీలించి త్వరగా ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇవ్వడం జరిగింది. తిరుపతి టిడిపి నగర కమిటి



అధ్యక్షుడు శంకర్ నారాయణ తన పిర్యాధులో అలిపిరి మెట్ల మార్గం, పుట్‌పాత్‌లు ఆక్రమించుకొని వ్యాపారాలు చేయడం వలన పాదాచారులకు ఇబ్బందులుగా వున్నాయని తెలపడం జరిగింది. ఇతర పిర్యాధుల్లో ముఖ్యంగా క్రైం స్టేషన్ ప్రక్కన రోడ్డులో ఎనుములను మేపడం వలన అసౌకర్యంగా వుందని, చేపల మార్కెట్ వలన చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని ప్రాంతాల్లో రోడ్లు పాడైపోయాయని, అదే విధంగా కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజి సమస్యలు పరిష్కరించాలనే పిర్యాధులపై కమిషనర్ అదితిసింగ్ ఐఏఎస్ స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువఅన్వేష్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, కె.ఎల్. వర్మ, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అడిషనల్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, మేనేజర్ చిట్టిబాబు, డిఈలు, సూపర్డెంట్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రదాత చంద్రబాబు

**ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్.. చిత్తూరు పార్లమెంటుపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం**

**చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ ప్రదాతగా ఖ్యాతి గడించారని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు



అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి నెల రోజులు పైబడిన నేపథ్యంలో ఆయన స్పందించారు. చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం 30 రోజుల్లో 30 కార్యక్రమాలు చేసి, ప్రజా ప్రభుత్వం పాలన ఎలా ఉంటుందో రుజువు చేసి చూపిందన్నారు. 16,347 టీచర్ పోస్టులతో, మెగా డీఎస్సీ నోటిఫికేషన్, వృద్ధాప్య, వితంతు పెన్షన్ రూ.4000కి పెంచడం, దివ్యాంగుల పెన్షన్ రెట్టింపు చేసి రూ.6000 రూపాయలు ప్రత్యేక ప్రతిభావంతులకు అందించడం, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు చంద్రబాబు సమర్ధవంతమైన పాలనకు నిదర్శనం అన్నారు. అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడంతోపాటు, ఉచిత ఇసుక పాలసీని అమల్లోకి తెచ్చి, నిర్మాణ రంగానికి పూర్వ వైభవం తీసుకొచ్చి, కార్మికులకు ఉపాధి కల్పించడంలో కూటమి ప్రభుత్వం ఫలితాలను సాధించిందన్నారు.ఆగస్టు 15 నుంచి 183 అన్న క్యాంటీన్లు ప్రారంభం కానున్నాయని చెప్పిన చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు, గంజాయి, డ్రగ్స్ కట్టడికి చర్యలు చేపట్టి, ఎర్ర చందనం అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపిందన్నారు.

రాజధాని అమరావతి పనులను ప్రారంభించి, తెలుగు ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు. పోలవరం నిర్మాణం పునః ప్రారంభించి, ప్రతి ఎకరాకు సాగు నీరునందించానే లక్ష్యంతో ముందుకు సాగుతుందని చెప్పారు. స్కిల్ సెన్సెస్ కసరత్తు ప్రారంభించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే ధ్యేయంతో పనిచేస్తుందన్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి, తల్లికి వందనం పథకాన్ని చేరువ చేయాలనే సంకల్పంతో దీనికి సంబంధించి మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది అన్నారు. జగన్ బొమ్మతో ఉన్న పాసు పుస్తకాల స్థానంలో రాజముద్రతో పాసుపుస్తకాలను రూపొందించి, అన్నదాతలకు అందించేందుకు సిద్ధమైందన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలందించి, పాలన ఎలా ఉండాలో చేసి చూపిందన్నారు. నిత్యావసర ధరల నియంత్రణకు చర్యలు చేపట్టి, రైతు బజార్లలో బియ్యం, కంది పప్పు తక్కువ రేట్లకే అందిస్తోందన్నారు. రెండు రోజులు ఢిల్లీ పర్యటించిన సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులతో కలిసి, ఏడుగురు మంత్రులు, ప్రధానితో సమావేశమై, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తోడ్పడునందించాలని విజ్ఞప్తి చేయడం చంద్రబాబు పనితీరుకు అద్దం పడుతుందన్నారు. ఈ సందర్భంలోనే సీఎం చిత్తూరు పార్లమెంటు అభివృద్ధికి సంబంధించి కూడా సహాయ సహకారాలు అందిస్తానని తనకి చెప్పారని ప్రసాద తెలిపారు. చిత్తూరు పార్లమెంటుపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆ దిశగా తనకు దిశా నిర్దేశం చేశారని ఆయన సందర్భంగా వివరించారు.

# మామిడి లోడ్‌తో వెళ్తున్న వాహనం బోల్తా

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** సోమవారం ఉదయం రాజుపేట రోడ్డు నుండి తమిళనాడు రాష్ట్రం క్రిష్ణగిరికు మావిడి కాయల లోడుతో వెళ్తున్న ఈచర్ వాహనం పలమనేరు జాతీయ రహదారి ఏడవమైలు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. వాహనంలో సుమారు రెండు లక్షల రూపాయలు విలువ చేసే మామిడి మొత్తం రోడ్డుపై పడింది. ఇందువల్ల జాతీయ రహదారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రోడ్డుపైన పడిన మామిడి కాయలపైనే పలమనేరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మామిడికాయ పక్కన తీసేంతవరకు కూడా ఆగకుండా వాటిపైనే బస్సును నడిపాడు. ఇందువల్ల కొద్దిసేపు అక్కడ వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని సంభవించలేదు. అక్కడున్న కొందరికి సహాయంతో కిందపడిన మామిడిని పక్కన వేయించి వాహన రాకపోకలను పునః ప్రారంభించారు.



# జిల్లాలో శాంతి భద్రతలు పటిష్టంగా అమలు

**తిరుపతి కీర్తి ప్రతిష్ట పెంపొందించేలా పోలీసుల కృషి**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు**

**జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మికమైన పుణ్యక్షేత్రంలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాంతి భద్రతలు పటిష్టంగా అమలుచేసి తిరుపతి కీర్తిప్రతిష్టలు మరింత పెంపొందించేలా కృషి చేస్తామని జిల్లా ఎస్పీ ఎం సుబ్బారాయుడు స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం తిరుపతి జిల్లా ఎస్పీగా ఎల్ సుబ్బారాయుడు ఆయన ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన తిరుపతికి ప్రపంచవ్యాప్తంగా శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని, భక్తులు దేవుడిని దర్శించుకుని వెళ్లే విధంగా మంచి వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి పోలీసు శాఖ అందరు సహకారంతో కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలో మంచి పోలీసింగ్ అమలు చేసి ప్రజల సహకారంతో శాంతి భద్రతలు పరవేక్షించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తామని తెలియజేశారు. చట్టానికి లోబడి పోలీస్‌శాఖ పనిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం మంచి పోలీసింగ్ విధానాన్ని అమలు చేసి, పోలీస్‌శాఖ ప్రతిష్టను పెంపొందించే విధంగా పని చేస్తామన్నారు. ప్రజలు, మీడియా, ప్రజాప్రతినిధుల సహకారంతో సమర్ధవంతంగా శాంతిభద్రతలను కాపాడుతామన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి విచ్చేసిన నూతన ఎస్పీ ఎల్.సుబ్బారాయుడుకు జిల్లా అదనపు ఎస్పీలు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, కులశేఖర్ శాంతిభద్రతలు, విమల కుమారి నేర విభాగం, జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నేటి నుంచి గోవిందరాజస్వామి జ్యేష్ఠాభిషేకం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి నుంచి 18వ తేదీ వరకు మూడు రోజులు గోవిందరాజు స్వామి ఆలయంలో జ్యేష్ఠాభిషేకం జరుగునుంది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారి ఉత్సవమూర్తులకు ఏడాదికోసారి స్వర్ణ కవచాలను తొలగించి శుద్ధి చేసి తిరిగి అమర్చుతారు. ఇందులో భాగంగా జూలై 16న కవచాధివాసం, 17న కవచ ప్రతిష్ఠ, 18న కవచ సమర్పణ నిర్వహిస్తారు. ఈ ఉత్సవం సందర్భంగా మూడు రోజులు ఉదయం మహాశాంతి హెూమం, పుణ్యాహవచనం చేపడతారు. ఉదయం 10 గంటలకు స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకుస్నపన తిరుమంజనం, మధ్యాహ్నం శతకలశ స్నపనం, సాయంత్రం వీధి ఉత్సవం నిర్వహిస్తారు. ప్రతి ఏడాదీ ఆషాడ మాసం, జ్యేష్ఠ నక్షత్రం రోజున ఆలయంలో జ్యేష్ఠాభిషేకం నిర్వహిస్తారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# పేద విద్యార్థుల చదువులకు చేసే సాయానికి ఖరీదు కట్టలేం

**పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్**

**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి చదవుకుని ఉన్నత స్థాయికి ఎదుగాలనే ఉద్దేశంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందిచడం జరుగుతుందని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ తెలియజేశారు. సోమవారం సాయంత్రం ఐరాల ప్రాథమిక పాఠశాలలో మేదరమిట్ట శంకరనాయుడు, పార్వతమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో మేదరమిట్ట మోహన్ నాయుడు సహకారంతో 5,500 నోటు పుస్తకాలను విద్యార్థిని, విద్యార్థులకు లిపూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళిమోహన్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ రోజు చేసిన సాయం చక్కగా ఉపయోగించుకుంటే ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, సాయాన్ని ఖరీధుతో వెలకట్టలేమని తెలిపారు. సాయం అందించిన వ్యక్తి ఒక్కరైనా , దీనిని ఉపయోగించుకున్నవారు వంద మంది అవుతారనే విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. చదువును నిర్లక్ష్యం చేసుకోకుండా బాగా చదివి భవిష్యత్తులో మనం ఒకరికి సహాయం చేయాలనే ఉద్దేశంతోనే నోటు పుస్తకాలు అందించడం జరిగిందని పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు గిరిధర్ నాయుడు, సాఫ్ట్‌వేర్ మేదరమిట్ట మోహన్ నాయుడు, క్లస్టర్ ఇంఛార్జ్ మురళి, కాణిపాకం మాజీ ఛైర్మన్ మణినాయుడు, సీనియర్ నాయకులు హేమాద్రి నాయుడు, మండల నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యక్షులు, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

# కొద్దిపాటి చినుకులకే రోడ్లు జలమయం

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలం లోని గ్రామీణ ప్రాంతాలకు గత ఐదు సంవత్సరాలలో రోడ్లు వేశారు.ఆ రోడ్లన్నీ నాసిరకంగా ఉన్నాయనడం లో అతిశయోక్తి లేదు.చౌడేపల్లి నుండి తెళ్ళనీళ్ళ పల్లి,గడ్డంవారిపల్లి,పరికి దొన,అటుగా లింకు రోడ్డు కందూరు అలా అన్నమయ్య జిల్లా కు వెళ్తుంది.ఒక జిల్లా నుండి మరొక జిల్లా కు వేసిన లింకు రోడ్లు వేసేటప్పుడు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే బాగుండేది.అప్పటి అధికారులు ఏకపక్షం వహించి నాణ్యతను గాలికొదిలేశారు.ఈ క్రమం లో చౌడేపల్లి నుండి గడ్డం వారిపల్లి కి వెళ్తున్న రోడ్డు సంతగేటు వీధిలో పూర్తిగా దెబ్బతిన్నది.చిన్నపాటి వర్షం వస్తే సముద్రాన్ని తలపిస్తుంది.ఐతే ఆ వర్షపు నీళ్ళు ఎటువెళ్ళకుండా అక్కడే నిలచి అందులో దోమలు పెరిగి చుట్టుపక్కల ప్రజల అటారోగ్య పాలౌచున్నారు.చౌడేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి కూత వేట దూరం లో గల ఈ రోడ్డు మరమ్మత్తుకు నోచుకోవడం లేదు.అనునిత్యం ఈ రహదారి వెంబడి విధ్యార్థిని విధ్యార్థులు ఎందరో రాకపోకలు సాగిస్తుంటారు.ఎక్కడ గుంతఉందో తెలియదు.ఇప్పటి రెండుమూడు ద్విచక్ర వాహనదారులు అందులో పడిపోయారు.కావున వెంటనే సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తులు,ప్రయాణీకులు కోరుచున్నారు.

# మొక్కలు నాటిన స్కౌట్స్ అండ్ గైడ్స్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం లో భాగంగా శ్రీకాళహస్తిలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఆర్ సి పి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ఆవరణలో పరిసరాలను శుభ్రపరచి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు సుప్రజ, రోవర్ లీడర్ విద్యాసాగర్, చంద్ర, కోదండరామిరెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చాయ చిత్రాలు ఏర్పాటు చేయండి

**- జనసేన నియోజకవర్గం బాధ్యులు యుగంధర్**



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను ఏర్పాటు చేయాలని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి రెండు నెలలు కావస్తున్న ప్రభుత్వ కార్యాలయాల్లో వెంటనే ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చాయ చిత్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు.

# ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో బక్కాసురవద

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో తిరునాళ్ల సందర్భంగా సోమవారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి పుష్కరి నుంచి తీర్థం తీసుకొని అభిషేకం నిర్వహించారు. రాహుకాలం పూజలు కుంకుమార్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రెడ్డమ్మ భాగవతాధారిని వారిచే బకాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం బకాసురుడు బండిపై భోజనం కోసం పురవీధుల్లో తిరిగారు .ఉభయ దాతలు విశ్వబ్రాహ్మణ కులస్తులు. నిర్వహించారు. రాత్రి వీధి నాటకం వెంకటేశ్వర నాటక కళామండలి కిరణ్ కుమార్ బృందం వారిచే బక్కాసుల వద కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరికుమార్, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# కొత్త నేరచట్టాలతో జడ్జీల కంటే పోలీసులకే అధికారాలెక్కువ!

**-కొత్త నేర చట్టాలతో పోలీసు రాజ్యం వస్తుంది.**
**- అనాగరికతను పెంచుతున్న కొత్త నీర చట్టాలు.**
**- భారత న్యాయవాదుల సంఘం ఆందోళన**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన నూతన నేర చట్టాల తో న్యాయమూర్తుల కంటే పోలీసులకే ఎక్కువ అధికారాలను కట్టబెట్టారని దీనితో దేశం పోలీసు రాజ్యంగా మారడమే కాక రాచరిక పాలనకు దారితీస్తుందని భారత న్యాయ వాదుల సంఘం ఐఏఎల్ ఆందోళన వ్యక్తం చేస్తుంది. నాటి నేర చట్టాలు ప్రజల హక్కులు హరించే విధంగా ఉన్నాయని వాటి స్థానంలో కొత్త నేర చట్టాలను బి.ఎన్.ఎస్. బి ఎన్ఎస్ఎస్. బిఎస్ఏ తీసుకొచ్చి ప్రజల హక్కులను మరింత మెరుగుపరుస్తావని, సత్వర న్యాయం జరిగేట్లు చూస్తామని చెబుతున్నప్పటికీ బ్రిటిష్ కాలం నాటి చట్టాలే కొత్త చట్టాల కంటే మెరుగ్గా ఉన్నాయని వారు అన్నారు. న్యాయవ్యవస్థ కంటే కూడా పోలీసులకు ఎక్కువ అధికారాలను కట్టబెట్టడం రాచరిక పాలన వచ్చే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఒక నేరం జరిగినప్పుడు పోలీసులు ఎఫ్ ఐ ఆర్ ను కచ్చితంగా వెంటనే నమోదు చేసి తర్వాత నేరంపై విచారణ చేయాలని పాత నేర చట్టాలు చెబు తుండగా కొత్త నేర చట్టాల ప్రకారం పోలీసులు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయకుండానే మూడు రోజుల వరకు ప్రాథమిక విచారణ చేసిన అనంతరం ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలా వద్దా అని పోలీసులే నిర్ణయించే అధికారం కొత్త చట్టాల్లో కల్పించారని దీనితో పోలీసులకు అపరిమిత అధికారాలు ఇచ్చినట్లు అయిందని అన్నారు. పోలీసులు కేసు నమోదు చేయనిపక్షంలో కోర్టు ఆదేశాల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసు కొనే అవకాశం ప్రజలకు ఉండగా కొత్త చట్టాలలలో కోర్టు అధికారాలను తొలగించారని అన్నారు. నేరస్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్న తర్వాత 24 గంటల్లో కోర్టులో హాజరు పెట్టాలని అవసరమైతే విచారించడానికి 15 రోజుల్లోగా పోలీసులు మళ్లీ నిందితులను పోలీసు కస్టడీకి తీసుకోవచ్చని పాత చట్టాలు చెబుతుండగా, 90 రోజుల వరకు కూడా నిందితులను పోలీసు కస్టడీకి తీసుకోవచ్చని కొత్త చట్టాలు చెప్పడం అంటే నేరం చేయని వారు కూడా నెలలు కొద్ది జైల్లో మగ్గిపోయే అవకాశం వస్తుందని వారు అన్నారు. నిందితులను కోర్టుకు హాజరపరిచేటప్పుడు అరుదైన కొన్ని కేసుల్లో మాత్రమే సంకెళ్లు వేయాలని నేరం రుజువు గాని నిందితులను సంకెళ్లు వేసి అవమాన పరచకూడదని సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా దిక్కరించి అన్ని కేసుల్లోనూ నిందితులకు సంకెళ్లు వేయవచ్చునని కొత్త చట్టాన్ని తీసుకురావడం ఏ నాగరికత ఈ చట్టంలో ఇమిడి ఉందో అర్థం కావడం లేదన్నారు. నిందితులపై నేరం రుజువైన తర్వాతనే వాళ్ల ఆస్తులను జప్తు చేసే అధికారం పాత చట్టాల ప్రకారం కోర్టుకు మాత్రమే ఉండగా కొత్త చట్టాల ప్రకారం నేరం రుజువు కాకపోయినా వారి ఆస్తులను ఏ పోలీసు అధికారైన జప్తు చేయవచ్చునని కొత్త చట్టాల్లో చెప్పడం చాలా ప్రమాదకరమన్నారు. పోలీసు కస్టడీలో నిందితులు ఉన్న సమయంలో లాకప్ డెత్, రేప్ లాంటి సంఘటనలు జరిగినప్పుడు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ విచారణ జరపాలని పాత చట్టాలు చెబుతుండగా కొత్త చట్టాల ప్రకారం తహసీల్దార్ విచారణ జరిపితే సరిపోతుందని చెప్పడం న్యాయ వ్యవస్థ అధికారాలను తగ్గించడమే అవుతుందని అన్నారు. కొత్త నేర చట్టాలతో సత్వర న్యాయం మాట అటు ఉంచితే న్యాయ పక్రియను సంక్లిష్టం చేసే పరిస్థితులు ఏర్పడతాయని పోలీసు రాజ్యం వస్తుందని తద్వారా రాచరిక పాలనకు కొత్త చట్టాలే నాంది పలుకుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పాత చట్టాలలో ఉండే రాజా ద్రోహం సెక్షన్ 124 ఏ ను సుప్రీంకోర్టు రద్దు చేసినప్పటికీ దానిని మళ్లీ దేశద్రోహం పేరుతో యధాతధంగా బి.ఎన్.ఎస్. సెక్షన్ 150 లో తీసుకురావడం సుప్రీంకోర్టును దిక్కరించడమే. ఈ పరిణామాలు ఎటువైపు దారితీస్తాయో వేచి చూడాల్సిందే.

# అక్రమాలలో అవకతవకలపై కేంద్ర విజిలెన్స్ విచారణ చేపట్టాలి

**– స్మార్ట్ సిటీ నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలి : బిజెపి డిమాండ్**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** దేశంలోని ప్రధాన పట్టణాలను స్మార్ట్ సిటీలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ మిషన్ ను ప్రారంభించిందని, ఇప్పటివరకు తిరుపతి స్మార్ట్ సిటీగా ఎంపికై 1200 వందల కోట్లు మంజూరు అయితే ఇప్పటివరకు 50 లక్షల మిగిలి ఉండడంపై శ్వేత పత్రం విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి పేరుతో వినాయక సాగర్ చేపట్టిన పనులలో కాన రాలేదని, గతంలో అక్రమాలకు పాల్పడ్డ వారిపై నగరపాలక సంస్థ కమిషనర్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సాగర్ అభివృద్ధి పనుల్లో భాగంగా అక్కడ ప్రజల సౌకర్యార్థం చేపట్టాల్సిన జిమ్, ఫన్ సెంటర్, స్విమ్మింగ్ పూల్ ,బేబీ స్విమ్మింగ్ పూల్, చిల్డ్రన్ ప్లే ఏరియా, ఆర్టిఫిషియల్ గ్లో లైటింగ్ నిర్మాణంలో అక్రమాలు



చోటుచేసుకున్నాయిని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వం లో అప్పటి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి కాలువలు, డ్రైనేజీ లు నిర్మాణం చేయకుండా ప్రచారం కోసం కొత్త రోడ్ల పేరుతో కోట్ల రూపాయలు ప్రజాధనం దోచుకున్నారని విమర్శించారు. చేసిన స్మార్ట్ సిటీ పనుల్లో కొద్దిపాటి వర్షానికి రోడ్లు పాడై జలపాతాలు తలపిస్తున్నాయని మండిపడ్డారు. 2 కోట్ల 30 లక్షలు పెట్టి కొన్న డబుల్ డెక్కర్ బస్సు నిరుపయోగంగా మారి డంపింగ్ యార్డ్ లో పెట్టారు. దానిని కౌన్సిల్ తీర్మానం చేసి మాజీ డిప్యూటీ మేయర్ నుంచి వసూలు చేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ స్ట్రీట్స్ , అధునాతన నడక దారి, పేవ్ మెంట్స్ నిర్మాణం కోసం కేటాయించిన 90 కోట్ల నిధులు ఏమయ్యాయి.? అని ప్రశ్నించారు. దురాక్రమణ ల నుండి పుట్ పాత్ లను ప్రజలకు యాత్రికులకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. 680 కోట్ల నిధుల తో నిర్మించిన శ్రీనివాస సేతు ను గత పాలకులు రాజకీయ అవసరాల కోసం డెజైన్లు మార్చి ట్రాఫిక్ నియంత్రణ కు 20% శాతం మాత్రమే ఉపయోగ పడుతోందన్నారు. సేతు మీద నుండి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో దిగే స్థలంలో విస్తరణ చేసి ప్రజలు నగరంలో ప్రవేశించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సుమారు 1200 కోట్ల రూపాయల నిధుల విడుదలై జరిగిన స్మార్ట్ సిటీ పనులు కేవలం 50 లక్షల రూపాయలు మాత్రమే మిగిలి ఉండడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. స్మార్ట్ సిటీ నిధులలో జరిగిన అక్రమాలు గత ఎమ్మెల్యే చేయించిన అవకతవకలపై త్వరలోనే కేంద్ర విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ కు అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు వరప్రసాద్, కొత్తపల్లి విజయకుమార్, పొనుగంటి భాస్కర్ డాక్టర్ శ్రీహరి రావు, నవీన్, రెడ్డి బాబు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుపతి రూరల్ మండలం, వెంకటపతి నగర్ గ్రామ పంచాయితిలో స్విమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యఅతిథిగా పాల్గొనగా స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వి కుమార్, శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా? ఉషాకళావత్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా? నాగరాజు, వెంకటపతి నగర్ సర్పంచ్ వై. సుబ్రమణ్యం (చిన్నియాదవ్) సంయుక్తంగా వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా వెంకటపతి నగర్ లో ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలను సిమ్స్ హాస్పిటల్లో ఎన్.టి.ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సను అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్విమ్స్ డైరెక్టర్ డా? ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ వెంకటపతినగర్ నందు స్విమ్స్ ద్వారా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా వుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా వుండాలని, స్విమ్స్ సూపర్ స్పెషాలిటి వైద్య సేవలు అందిస్తున్నామని, సిమ్స్ లో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నామని తెలియజేశారు. పేదల కొరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం కూడా అందిస్తున్నామని ప్రజలందరూ ధైర్యంగా ముందుకు వచ్చి పరీక్షలు చేసుకొని తమ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో వెంకటపతి నగర్ ప్రాంత ప్రజలు సుమారు 100 మంది రక్త పరీక్షలు, హిమోగ్లోబిన్, బిపి, షుగర్ వ్యాధి పరీక్షలు, మూత్ర పరిక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ ఎస్.పి.ఎం.సి. డబ్ల్యూ వైద్యులు, స్విమ్స్ కమ్యూనిటి మెడిసిన్ విభాగపు వైద్యులు డా? అంజు డి అదే